# అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## అభ్యాసక సహాయ సేవా విభాగం

## బి.ఇడి., (ఎస్.ఇ) స్పాట్ అడ్మిషన్లు 13న

అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నిర్వహించే బి.ఇడి.,(స్పెషల్ ఎడ్యుకేషన్) ప్రోగ్రామ్‌లో హెచ్.ఐ కేటగిరికి సంబంధించి మిగిలిఉన్న సీట్లను భర్తీ చేసేందుకు ఈనెల 13వ తేదీ (సోమవారం)న చివరి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 11.00 గంటలకు అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు పరిపాలన భవనంలోని అభ్యాసక సహాయ సేవా విభాగం డైరెక్టర్ వద్దకు రావాలని సూచించారు. ఎవరైనా సకాలంలో హాజరు కాని పక్షంలో కౌన్సెలింగ్‌కు వచ్చినట్లుగా పరిగణించలేమని స్పష్టం చేశారు. హెచ్.ఐ. విభాగంలో ప్రవేశపరీక్ష రాసినవారు మాత్రమే అర్హులని తెలిపారు. తెలంగాణ , ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన అభ్యర్థులందరూ అర్హులేనని తెలిపారు. ర్యాంకుల ప్రకారం మెరిట్ అధారంగా ఖాళీలను భర్తీ చేయనున్నట్లు వివరించారు.

ఆసక్తిఉన్న అభ్యర్థులు ప్రవేశపరీక్ష ర్యాంకుకార్డు, హాల్‌టికెట్‌తోసహా అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక సెట్ జిరాక్స్ కాపీలు, రెండు పాస్ పోర్టుసైజు ఫొటోలు తీసుకుని ఈ నెల13వ తేదీ 11.00 గంటలకు హాజరుకావాలని సూచించారు. 11.30 గంటల తర్వాత కౌన్సెలింగ్ కేంద్రం వద్దకు చేరుకునే వారిని పరిగణలోకి తీసుకోలేమని తెలిపారు.